06-12-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - నేను మీకు మళ్ళీ రాజయోగాన్ని నేర్పించి రాజులకే రాజులుగా తయారుచేస్తాను, ఈ 'మళ్ళీ' అనే పదములోనే మొత్తం చక్రమంతా ఇమిడి ఉంది"

ప్రశ్న:- తండ్రి కూడా శక్తివంతమైనవారే, అలాగే మాయ కూడా శక్తివంతమైనదే, ఇరువురి శక్తి ఏమిటి?

జవాబు:- తండ్రి మిమ్మల్ని పతితుల నుండి పావనులుగా తయారుచేస్తారు, పావనులుగా తయారుచేయడములో తండ్రి శక్తివంతమైనవారు, కావుననే తండ్రిని పతిత-పావనుడు, సర్వశక్తివంతుడు అని అంటారు. మాయ పతితులుగా చేయడములో శక్తివంతమైనది. సత్యమైన సంపాదనలో గ్రహచారం ఎలా కూర్చుంటుందంటే, దాని వలన లాభానికి బదులుగా నష్టం కలుగుతుంది. వికారాల వెనుక మాయ పెర్రివారిలా చేస్తుంది, అందుకే బాబా అంటారు - పిల్లలూ, దేహీ-అభిమానులుగా అయ్యే పురుషార్థం చేయండి.

పాట:- మేము ఆ మార్గములో ప్రయాణించాలి... (హమే ఉన్ రాహోం పర్ చల్నా హై...)

ఓం శాంతి. పిల్లలైన మీరు ఏ మార్గములో నడవాలి? తప్పకుండా మార్గాన్ని తెలియపర్చేవారు ఉంటారు. మనుష్యులు తప్పుడు మార్గములో వెళ్తారు, అందుకే దుఃఖితులుగా అవుతారు. ఇప్పుడు ఎంత దుఃఖితులుగా ఉన్నారు ఎందుకంటే భగవంతుని మతముపై నడవటం లేదు. ఎప్పటి నుండైతే తప్పుడు మతాన్ని ఇచ్చే రావణ రాజ్యము ప్రారంభమయ్యిందో, అప్పటి నుండి అందరూ తప్పుడు మతముపై నడుస్తూ వచ్చారు. తండ్రి అర్థం చేయిస్తారు - మీరు ఈ సమయములో రావణుని మతముపై ఉన్నారు, అందుకే ప్రతి ఒక్కరి పరిస్థితి ఈ విధముగా పాడైపోయింది. అందరూ తమను తాము పతితులుగా పిలుచుకుంటారు కూడా. బాపూ గాంధీజీ కూడా పతిత-పావనా రండి అని పిలిచేవారు, అంటే తాము పతితులుగా ఉన్నారని అర్థము. కానీ తాము పతితులుగా ఎలా అయ్యారు అన్న విషయాన్ని ఎవ్వరూ అర్థం చేసుకోరు. భారత్ లో రామ రాజ్యము ఉండాలని కోరుకుంటారు కానీ దానిని ఎవరు తయారుచేస్తారు? గీతలో తండ్రి అన్ని విషయాలను అర్థం చేయించారు కానీ గీతా భగవానుడి పేరును తప్పుగా వ్రాసేసారు. మనము ఏమి చేసాము అనేది తండ్రి అర్థం చేయిస్తున్నారు. క్రైస్ట్ యొక్క బైబిల్ లో పోప్ పేరు వేస్తే ఎంత నష్టం జరుగుతుంది. ఇది కూడా డ్రామాయే. తండ్రి అన్నింటికన్నా పెద్ద పొరపాటును అర్థం చేయిస్తారు. ఈ ఆదిమధ్యాంతాల జ్ఞానము గీతలో ఉంది. తండ్రి అర్థం చేయిస్తారు, నేను మిమ్మల్ని మళ్ళీ రాజులకే రాజులుగా తయారుచేస్తాను. మీరు 84 జన్మలను ఎలా తీసుకున్నారు అనేది మీకు తెలియదు, నేను తెలియజేస్తాను. ఇది ఏ శాస్త్రములోనూ లేదు. శాస్త్రాలైతే అనేకమున్నాయి. భిన్న-భిన్న మతాలు ఉన్నాయి. గీత అంటే గీతయే. ఎవరైతే గీతను వినిపించారో, వారే సలహాను ఇచ్చారు. వారు అంటారు, నేను మీకు రాజయోగాన్ని నేర్పించేందుకు మళ్ళీ వచ్చాను. మీపై మాయ యొక్క నీడ పడింది. ఇప్పుడు నేను మళ్ళీ వచ్చాను. గీతలో కూడా - ఓ భగవంతుడా, గీతను వినిపించడానికి 'మళ్ళీ' రండి అని అంటారు, అనగా గీతా జ్ఞానాన్ని 'మళ్ళీ' ఇవ్వండి అని అర్థము. గీతలోనే - అసురీ సృష్టి వినాశనము మరియు దైవీ సృష్టి స్థాపన 'మళ్ళీ' జరుగుతుంది అన్న విషయం ఉంది. 'మళ్ళీ' అన్న పదాన్ని తప్పకుండా ఉపయోగిస్తారు. గురునానక్ 'మళ్ళీ' తమ సమయానికి వస్తారు, చిత్రాలను కూడా చూపిస్తారు. శ్రీకృష్ణుడు కూడా 'మళ్ళీ' అదే నెమలి పింఛధారిగా అవుతారు. ఈ రహస్యాలన్నీ గీతలో ఉన్నాయి. కానీ భగవంతుడిని మార్చేసారు. మనము గీతను నమ్మము అని అనము కానీ అందులో మనుష్యులు ఈ తప్పు పేరునేదైతే వ్రాసారో, దానిని తండ్రి వచ్చి సరిదిద్ది అర్థం చేయిస్తారు. ప్రతి ఆత్మలో తమ-తమ పాత్ర నిశ్చితమై ఉందని కూడా అర్థం చేయిస్తారు. అందరూ ఒకేలా ఉండరు. ఎలాగైతే మనిషి అంటే మనిషే, అలాగే ఆత్మ అంటే ఆత్మయే. కానీ ప్రతి ఆత్మలో తన పాత్ర నిండి ఉంది. ఈ విషయాలను అర్థం చేయించేవారు చాలా వివేకవంతులై ఉండాలి. ఎవరు అర్థం చేయించగలరు, ఎవరు సేవ చేయడములో వివేకవంతులుగా ఉన్నారు, ఎవరి లైన్ క్లియర్ గా ఉంది, ఎవరు దేహీ-అభిమానులుగా ఉంటారు అనేది తండ్రికి తెలుసు. అందరూ పరిపూర్ణులుగా, దేహీ-అభిమానులుగా అవ్వలేదు. ఈ రిజల్టు అంతిమంలో తెలుస్తుంది. పరీక్షా రోజులు దగ్గరకు వచ్చినప్పుడు ఎవరెవరు పాస్ అవుతారు అన్నది తెలుస్తుంది. ఫలానావారు అందరికన్నా చురుకుగా ఉన్నారు అని టీచర్లు కూడా అర్థం చేసుకోగలరు మరియు పిల్లలు కూడా అర్థం చేసుకోగలరు. అక్కడైతే మోసము మొదలైనవి కూడా జరగవచ్చు, ఇక్కడైతే అటువంటిదేమీ సాధ్యం కాదు. ఇది డ్రామాలో నిశ్చితమై ఉంది. కల్పపూర్వము వారే వెలువడుతారు. సేవ యొక్క వేగము ద్వారా మనకు

తెలుస్తుంది. ఈ సత్యమైన సంపాదనలో లాభ-నష్టాలు, గ్రహచారము మొదలైనవి ఉంటాయి. నడుస్తూ-నడుస్తూ కాలు విరిగిపోతుంది. గంధర్వ వివాహం చేసుకున్న తర్వాత మళ్ళీ మాయ పూర్తిగా వెర్రివారిలా చేసేస్తుంది. మాయ కూడా చాలా శక్తివంతమైనది. బాబా పావనముగా తయారుచేయడములో శక్తివంతమైనవారు, అందుకే వారిని సర్వశక్తివంతుడు, పతిత-పావనుడు అని అంటారు, అలాగే మాయ పతితులుగా చేయడములో శక్తివంతమైనది. సత్యయుగములో మాయ ఉండదు. అది ఉన్నదే నిర్వికారీ ప్రపంచము, ఇప్పుడు ఇది పూర్తిగా వికారీ ప్రపంచము. ఎంత శక్తివంతముగా ఉంది. నడుస్తూ-నడుస్తూ ఉండగా మాయ ఒక్కసారిగా ముక్కు పట్టుకొని వెర్రివారిలా చేసేస్తుంది, వదిలి వెళ్ళిపోయేలా చేసేస్తుంది, అంతటి శక్తివంతమైనది. సర్వశక్తివంతుడు అని పరమపిత పరమాత్మను అంటారు కానీ మాయ కూడా తక్కువేమీ కాదు. అర్ధకల్పము దాని రాజ్యం నడుస్తుంది. ఈ విషయాలు ఎవరికైనా తెలుసా. రాత్రి మరియు పగలు సగం-సగం ఉంటాయి, బ్రహ్మా యొక్క పగలు, బ్రహ్మా యొక్క రాత్రి. కానీ సత్యయుగానికి లక్షల సంవత్సరాలను మరియు కలియుగానికి ఇంకెన్నో సంవత్సరాలను చూపిస్తారు. ఇప్పుడు తండ్రి అర్థం చేయిస్తుంటే అర్థమవుతుంది. ఇది పూర్తిగా కరెక్ట్. తండ్రి కూర్చొని చదివిస్తారు. కలియుగములోని మనుష్యులు గీతలో ఉన్న రాజయోగాన్ని నేర్పించి రాజులకే రాజులుగా తయారుచేస్తారా. ఎవరి బుద్ధిలోనూ కూడా - మేము రాజయోగాన్ని నేర్చుకొని రాజులకే రాజులుగా అవుతాము అన్నది లేదు. ఆ గీతా పాఠశాలలైతే అనేకమున్నాయి కానీ ఎవ్వరూ రాజయోగాన్ని నేర్చుకొని రాజులకే రాజులుగా లేక రాణులుగా అవ్వలేరు. రాజ్యాన్ని పొందే లక్ష్యము-ఉద్దేశ్యము ఏమీ లేదు. ఇక్కడైతే - మేము అనంతమైన తండ్రి నుండి భవిష్య సుఖము యొక్క రాజ్యాన్ని పొందేందుకు చదువుతున్నామని అంటారు. మొట్టమొదటైతే భగవంతుని గురించి అర్థం చేయించాలి. గీతపైనే అంతా ఆధారపడి ఉంది. సృష్టి చక్రము ఎలా తిరుగుతుంది, తాము ఎక్కడి నుండి వచ్చారు, మళ్ళీ ఎక్కడికి వెళ్ళాలి అనేది మనుష్యులకు ఎలా తెలుస్తుంది. ఏ దేశము నుండి వచ్చారు, ఏ దేశములోకి వెళ్ళాలి అనేది ఎవరికీ తెలియదు. ఈ పాట కూడా ఉంది కానీ కేవలం చిలుక పలుకుల్లా పాడుతూ ఉంటారు. మనము ఓ పరమపిత పరమాత్మ అని ఎవరినైతే పిలుస్తున్నామో, వారు ఎవరు అన్నది ఆత్మలో ఉన్న బుద్ధికి తెలియదు. వారిని చూడలేరు, తెలుసుకోలేరు. తండ్రిని తెలుసుకోవడం, చూడడం అనేది ఆత్మ బాధ్యత కదా. మనం ఆత్మ అని, పరమపిత పరమాత్మ అయిన తండ్రి మనల్ని చదివిస్తున్నారని ఇప్పుడు మీరు అర్థం చేసుకున్నారు. తండ్రి వచ్చి చదివిస్తున్నారని బుద్ధి చెప్తుంది. ఏ విధంగా ఎవరి ఆత్మనైనా పిలిచినప్పుడు వారి ఆత్మ వచ్చిందని అర్థం చేసుకుంటారు కదా. కావున - మేము ఆత్మ అని, వారు మన తండ్రి అని మీరు అర్థం చేసుకున్నారు. తండ్రి నుండి తప్పకుండా వారసత్వము లభించాలి. మనం దుఃఖితులుగా ఎందుకు అయ్యాము, మనుష్యులైతే తండ్రియే సుఖ-దుఃఖాలను ఇచ్చేవారని అంటారు. భగవంతుడిని నిందిస్తూ ఉంటారు. వారు అసురీ సంతానము. కల్పపూర్వము ఏ విధముగా అన్నారో, ఇప్పుడూ అదే విధముగా అంటూ ఉంటారు. మీరు ఇప్పుడు ప్రాక్టికల్ గా ఈశ్వరీయ సంతానముగా అయ్యారు. ఇంతకుముందు మీరు అసురీ సంతానముగా ఉండేవారు. ఇప్పుడు తండ్రి అంటారు, నిరంతరం నన్ను స్మృతి చేయండి. ఎవరికైనా సరే, ఈ రెండు పదాలను అర్థం చేయించడం చాలా సహజము. మీరు భగవంతుని పిల్లలు. భగవంతుడు స్వర్గాన్ని రచించారు, ఇప్పుడు నరకముగా అయ్యింది, మళ్ళీ స్వర్గాన్ని తండ్రియే రచిస్తారు. తండ్రి మనకు రాజయోగాన్ని నేర్పిస్తున్నారు, స్వర్గాన్ని స్థాపన చేస్తున్నారు. అచ్చా, శివుని గురించి తెలియదు. ప్రజాపిత బ్రహ్మాను కూడా రచించినవారు ఆ తండ్రియే, కావున తప్పకుండా తండ్రి బ్రహ్మా ద్వారానే నేర్పిస్తారు. ఇప్పుడు శూద్ర వర్ణము ఉంది. మనం బ్రాహ్మణుల నుండి దేవతలుగా, క్షత్రియులుగా అవుతాము. లేదంటే విరాట రూపాన్ని ఎందుకు తయారుచేసారు. చిత్రము సరిగ్గానే ఉంది కానీ అర్థం చేసుకోలేకపోతారు.

శూద్రులను బ్రాహ్మణులుగా ఎవరు తయారుచేస్తారు? తప్పకుండా ప్రజాపిత బ్రహ్మా కావాలి. వారిని ఎలా దత్తత తీసుకున్నారు. ఏ విధంగా మీరు - ఈమె నా స్త్రీ అని అంటారు, ఆమెను 'మీ స్త్రీ' గా ఎలా చేసుకున్నారు? దత్తత తీసుకున్నారు. తండ్రి అంటారు - నన్ను కూడా మాత-పిత అని అంటారు, నేనైతే తండ్రిని, మరి 'నా స్త్రీ' ని ఎక్కడి నుండి తీసుకురావాలి. కావున వీరిలోకి ప్రవేశించి వీరికి బ్రహ్మా అన్న పేరును పెడతాను. స్త్రీ దత్తత తీసుకోబడుతుంది. ఏ విధంగా లౌకిక తండ్రి స్త్రీని దత్తత తీసుకుని కుఖవంశావళిని రచిస్తారో, అలాగే బాబా కూడా వీరిలోకి ప్రవేశించి వీరిని దత్తత తీసుకొని వీరి ముఖము ద్వారా ముఖవంశావళిని రచించారు. మేము బ్రాహ్మణ-బ్రాహ్మణీలము అని మీరు అంటారు. తప్పకుండా వీరి పేరే బ్రహ్మా. బ్రహ్మా ఎవరి సంతానము? శివబాబా సంతానము. వీరిని ఎవరు దత్తత తీసుకున్నారు? అనంతమైన తండ్రి. ఈ ఉదాహరణ చాలా బాగుంది కానీ ఎవరి బుద్ధిలోనైతే కూర్చుంటుదో, వారే అర్థం చేయించగలరు. బుద్ధిలోనే లేకపోతే వారికి అర్థం చేయించడం రాదు కూడా. లౌకిక మరియు పారలౌకిక తండ్రులైతే ఉన్నారు కదా. వారు కూడా స్త్రీని దత్తత తీసుకుని, 'నా స్త్రీ' అని అంటారు. అలాగే వీరు ఇతనిలోకి ప్రవేశించి దత్తత

తీసుకుంటారు. నిరాకారుడినైన నేను ఇతని ఆధారాన్ని తీసుకోవాల్సి ఉంటుందని వారు స్వయం చెప్తారు, అందుకే పేరును కూడా మారుస్తాను. ఒకేసారి ఎంతమంది పేర్లను పెట్టారు. పేర్ల యొక్క లిస్టు కూడా మీ వద్ద ఉండాలి. ప్రదర్శనీలో పేర్ల లిస్టును కూడా చూపించాలి. బాబా ఒకే సమయంలో అన్ని పేర్లు ఎలా పెట్టారో చూడండి. బాబా మనల్ని తమవారిగా చేసుకున్నారు కావున పేరు మార్చారు. వారిని భృగు మహర్షి అని అంటారు. జన్మ పత్రి అయితే భగవంతుని వద్దే ఉంటుంది. అవి అద్భుతమైన పేర్లు. ఇప్పుడు అందరూ అయితే లేరు. కొందరు ఆశ్చర్యము కలిగేలా పారిపోయారు. ఈ రోజు ఉంటారు, రేపు ఉండరు. నంబరువన్ శత్రువు కామము. ఈ కామ వికారము ఎంతో విసిగిస్తుంది, దానిపై విజయాన్ని పొందాలి. గృహస్థ వ్యవహారములో కలిసి ఉంటూ దానిపై విజయము పొందాలి - ఇదే ప్రతిజ్ఞ. తమ వృత్తిని గమనించుకోవాలి, కర్మేంద్రియాలతో వికర్మలు చేయకూడదు. తుఫానులైతే అందరికీ వస్తాయి, ఇందులో భయపడకూడదు.

ఈ వ్యాపారము చేయాలా, వద్దా అని బాబాను చాలామంది పిల్లలు అడుగుతారు? నేనేమైనా మీ వ్యాపారాలను చూసేందుకు వచ్చానా అని బాబా వ్రాస్తారు. నేను టీచర్ ను, చదివించేందుకు ఉన్నాను. వ్యాపారాల విషయాన్ని నన్నెందుకు అడుగుతున్నారు? నేనైతే రాజయోగాన్ని నేర్పిస్తాను. రుద్ర యజ్ఞము అని కూడా అంటూ ఉంటారు, శ్రీకృష్ణ యజ్ఞము అనరు. తండ్రి అంటారు, లక్ష్మీ-నారాయణులలో ఈ సృష్టి చక్రపు జ్ఞానమే లేదు. ఒకవేళ వారికి - 16 కళల నుండి మళ్ళీ 14 కళలు కలవారిగా అవ్వాలి అని తెలిస్తే ఆ సమయములోనే రాజ్యము యొక్క నషా దూరమైపోతుంది. అక్కడ సద్గతే ఉంటుంది. సద్గతిదాత అయితే ఒక్కరే. వారే వచ్చి యుక్తిని తెలియజేస్తారు, ఇతరులెవ్వరూ తెలియజేయలేరు. కామము మహాశత్రువు అని ఎవరు అన్నారు? మొట్టమొదట ఈ విషయాన్ని తీసుకోండి. వికారీ ప్రపంచము మరియు నిర్వికారీ ప్రపంచము అని కూడా అంటూ ఉంటారు. భారత్ లోనే రావణుడిని కాలుస్తూ ఉంటారు. సత్యయుగములో ఏమైనా కాలుస్తారా. ఒకవేళ రావణుడు అనాది నుండి ఉన్నాడు, సత్యయుగములో కూడా ఉన్నాడు అని అన్నట్లయితే, అటువంటప్పుడు అన్నిచోట్లా దుఃఖమే దుఃఖముంటుంది, ఇక దానిని స్వర్గము అని ఎలా అంటారు? ఈ విషయాలను అర్థం చేయించాలి. ప్రతి ఒక్కరి వేగము ఎవరిది వారిదే. ఎవరు మంచి వేగం కలవారు అనేది తెలిసిపోతుంది. సంపూర్ణముగా అయితే ఎవ్వరూ అవ్వలేదు. ఇకపోతే సతో, రజో, తమోలైతే ఉండనే ఉంటాయి. ప్రతి ఒక్కరి బుద్ధి వేర్వేరుగా ఉంటుంది. ఎవరైతే శ్రీమతముపై నడవరో - వారు తమోప్రధాన బుద్ధి కలవారు. స్వయాన్ని ఇన్స్యూర్ చేసుకోకపోతే భవిష్య 21 జన్మల కొరకు ఎలా లభించగలదు? మరణించవలసి అయితే ఉంటుంది, మరి ఇన్స్యూర్ ఎందుకు చేసుకోకూడదు. అంతా వారిదే, కావున పాలన కూడా వారే చేస్తారు. అయితే కొందరు సర్వస్వాన్ని ఇస్తారు, కానీ సేవ చేయరు, ఏదైతే ఇచ్చారో దానిని తింటూ ఉంటారు, అటువంటప్పుడు జమ ఏమవుతుంది. ఏమీ అవ్వదు. సేవ యొక్క ఋజువు కావాలి. ఎవరెవరు మార్గదర్శకులుగా అయి వస్తారు అనేది చూడడం జరుగుతుంది. కొత్త బి.కే.లు కూడా పరస్పరం సెంటర్ నడిపిస్తారు, వారిని కూడా అభినందించడం జరుగుతుంది. ఈ జ్ఞానమైతే చాలా సహజమైనది. వానప్రస్థావస్థ ఎప్పుడు ఉంటుంది అని వానప్రస్థావస్థలో ఉన్నవారి వద్దకు వెళ్ళి అర్థం చేయించండి. తండ్రియే మార్గదర్శకునిగా అయి అందరినీ తీసుకువెళ్తారు. తండ్రియే కాలుడికే కాలుడు అని మీకు తెలుసు. మనమైతే సంతోషముగా బాబాతో కలిసి వెళ్ళాలనుకుంటాము.

మొట్టమొదట ఈ ముఖ్యమైన విషయాన్ని తీసుకోండి - రచనను రచించిన గీతా భగవానుడు ఎవరు? లక్ష్మీ-నారాయణులకు రాజయోగాన్ని ఎవరు నేర్పించారు? వారి రాజధాని కూడా స్థాపన అవుతూ ఉంది, ఇంకెవ్వరూ రాజధానిని స్థాపన చేయడానికి రారు. తండ్రియే రాజధానిని స్థాపన చేయడానికి వస్తారు. పతితులందరినీ పావనముగా తయారుచేస్తారు. ఇది వికారీ ప్రపంచము, అది నిర్వికారీ ప్రపంచము. రెండింటిలోనూ నంబరువారు పదవులు ఉంటాయి. ఎవరైతే శ్రీమతముపై నడుస్తారో, వారి బుద్ధిలోనే ఈ విషయాలు కూర్చోగలవు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. బుద్ధి లైన్ సదా క్లియర్ గా ఉండాలి, దాని కొరకు దేహీ-అభిమానులుగా ఉండాలి. సత్యమైన సంపాదనలో మాయ ఏ రకంగానూ నష్టపర్చకుండా సంభాళించుకోవాలి.

2. కర్మేంద్రియాలతో ఎటువంటి వికర్మలనూ చేయకూడదు. ఇన్స్యూర్ చేసుకున్న తర్వాత సేవను కూడా తప్పకుండా చేయాలి.

వరదానము:- మాయను శత్రువుకు బదులుగా పాఠాన్ని నేర్పించే సహయోగిగా భావించి ఏకరసముగా ఉండే మాయాజీత్ భవ

మాయ మీకు పాఠాన్ని నేర్పించేందుకే వస్తుంది, అందుకే గాభరా పడకండి, పాఠాన్ని నేర్చుకోండి. ఒక్కోసారి సహనశీలతా పాఠము, ఒక్కోసారి శాంతి స్వరూపముగా అయ్యే పాఠము, వీటిని పక్కా చేసేందుకే మాయ వస్తుంది. అందుకే మాయను శత్రువుకు బదులుగా తమ సహయోగిగా భావించండి, అప్పుడు గాభరాలో ఓడిపోరు, పాఠాన్ని పక్కా చేసుకుని అంగదుని సమానంగా అచలముగా అవుతారు. ఎప్పుడూ బలహీనులుగా అయ్యి మాయను ఆహ్వానించకండి, అప్పుడు అది ఇక వీడ్కోలు తీసుకుంటుంది.

స్లోగన్:- ప్రతి సంకల్పములోనూ దృఢత యొక్క మహానత ఉన్నట్లయితే సఫలత లభిస్తూ ఉంటుంది.